విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరిపోవడం బాధాకరం

❖ ఉపాధ్యాయునుల సంతాప సభలో ఎమ్మెల్యే మందుల సామెల్

దశ,తుంగతుర్తి: విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు వృత్తి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వస్తున్న క్రమంలో కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అధ్యక్షతన ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుల సంతాప సభలో పాల్గొని మాట్లాడారు, ఉపాధ్యాయులు సమాజంలో ఉన్న చెడులు తొలగించి బావి భారత పౌరుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరి పోవడం బాధాకరం అని అన్నారు, ఈ మేరకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కస్తూరిబా ప్రిన్సిపాల్ కల్పన, రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని అన్నారు. ఉపాధ్యాయుల సేవలు సమాజానికి అమూల్యమని, వారి అకాల మరణం విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతులకు చేరో రూ.లక్ష ఆర్థిక సాయం తో పాటు గాయపడిన ఉపాధ్యాయులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సభలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,

విద్యార్థులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తిరుమలగిరి సింగిల్ విండో చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వసంత, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు పోతరాజు చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, నవీన్ ప్రసాద్, కార్తీక్ రెడ్డి, రవిశంకర్, చిలక శ్రీనివాస్, గుజ్జ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు,జిల్లా నాయకులు దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్,సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మృతుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేది డ్రైవర్లే

❖ సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత..

దశ, సూర్యాపేట ప్రతినిధి : ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఇదే ప్రజా రవాణా సంస్థ(ఆర్టీసీ)యొక్క నినాదంగా సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత పేర్కొన్నారు. కాగా ప్రయాణికులను సురక్షితంగా తమ తమ గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్లదే కీలకపాత్రగా ఆమె అభివర్ణించారు. అందుకు డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రతి ఏటా జనవరి 24 న డ్రైవర్స్ డే గా పాటిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. డ్రైవర్స్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డ్యూటీకి వెళ్తున్న డ్రైవర్లకు గులాబీ పూలతో పాటు అరటిపండు అందించి డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు సమాజ సేవకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని,అందుకు వారు పోషించే పాత్ర గొప్పదన్నారు. అంతేకాక నిర్ణిత సమయానికి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలిగే శక్తి వారికి ఒక్కరికే ఉందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ సైదులు, సిబ్బంది ఉన్నారు.

రంగనాథుడి.. కళ్యాణంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

దశ, అందోల్: సంగారెడ్డి జిల్లా అందోల్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రం నందు శనివారం భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాన్య భక్తులతో కలసి కళ్యాణోత్సవాన్ని తిలకించారు.అనంతరం,శ్రీరంగనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి ,సురేందర్ గౌడ్, కృష్ణా రెడ్డి, చిట్టిబాబు , రామకృష్ణ , ప్రవీణ్, మున్నూరు కిషన్ , ప్రదీప్ గౌడ్ లు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కోరంపల్లి నూతన కార్యవర్గం సర్పంచ్ ఉపసర్పంచ్

దశ,టేక్మాల్: కోరంపల్లి నూతన కార్యవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనసింహ ను శనివారం సంగారెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అదేవిధంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి సహకరించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గానికి తెలపడం జరిగింది సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్. ఉప సర్పంచ్ నాగరాజు. వార్డ్ నెంబర్లు కృష్ణ.కేశయ్య.పద్మ వెంకటమ్మ.సత్యమ్మ. జిల్లా ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి.గ్రామ సీనియర్ నాయకులు విట్టల్.కృష్ణమూర్తి.పరమేశ్వర్. దుర్గేష్.భూషణం.సాయిలు యాదయ్య.కొమురయ్య గ్రామ పెద్దలు కలవడం జరిగింది.

ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలిక వసతుల సమస్యలపై డిప్యూటీ మేయర్ తనిఖీ

దశ ఓయూ: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల అప్రయోజనకర స్థితి, రోడ్ల దయనీయ పరిస్థితి తదితర మౌలిక వసతుల సమస్యలపై శనివారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలన నిర్వహించారు. ఈ తనిఖీలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓయూ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శ్రీ జగన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అప్పలనాయుడు డిప్యూటీ మేయర్‌కు వివరణ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు సరైన పారిశుద్ధ్య వసతులు లేకపోవడం, పనిచేయని వీధి దీపాల కారణంగా రాత్రి వేళ భద్రతా సమస్యలు తలెత్తడం, అలాగే చుట్టుపక్కల రోడ్ల దుస్థితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి అధికారులు మరియు ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల అభివృద్ధి వంటి పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్

❖ పేదల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి పొంగులేటి

❖ మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

❖ 109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దశ, ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

సాగు తాగునీటిలో అగ్రగామి..

మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని దయాకర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు.

అంకితభావంతో పనిచేయాలి..

నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్రమ పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోనీ మా భూమిని ఇప్పించండి

❖ మహిళా రైతు గుగులోతు సునీతపరమేష్ నాయక్

దశ, తుంగతుర్తి: గత కొన్ని సంవత్సరాలుగా వారసత్వంగా వచ్చిన భూమి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సింగారం తండా పరిధిలోని, సర్వేనెంబర్ 297/ఇ/3 గల0. 28 గుంటల భూమి తన తండ్రి కేతావత్ సక్రు నుండి 2016 సంవత్సరము లో గుగులోతు. సునీత పేరుమీద రెవెన్యూ కార్యాలయంలో వారసత్వ పట్టా చేశారు. అట్టి భూమిని ప్రక్కన కొనుగోలు చేసిన, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు సాయిని వెంకటేశ్వర్లు 2017 సంవత్సరంలో, స్థానిక రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమంగా పట్టా చేసుకున్నారని వారు ఆరోపించారు. జరిగిన సంఘటనపై సునీతా పరమేశులు సూర్యాపేటలో గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారని, త్వరలోనే అట్టి భూమిపై విచారణ జరిపించి, మా భూమిని మాకు ఇప్పించిన్యాయం చేయాలని తాసిల్దార్ దయానందమును కుటుంబ సభ్యులు శనివారం కోరారు.

కొద్ది రోజుల్లోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం

❖ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

❖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే

దశ, ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కొరకు కళాశాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, అన్ని రంగాలలో విద్యార్థులు రాణించడానికి కావలసిన వనరులు వారి సర్వతోముఖాభివృద్ధికి కావలసిన శిక్షణ నైపుణ్యాలు ప్రభుత్వ కళాశాలలోనే అందుతాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే నూతన కళాశాల భవనం ప్రారంభోత్సవం జరుగుతుందని అక్కడ విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలతో విశాలమైన క్రీడామైదానాలు, తరగతి గదులు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ అందుబాటులోకి వస్తాయని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకొని డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.సురేష్, డి ఎస్ ఎస్ ఆర్ కృష్ణ, నరేందర్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ శంకర్, డాక్టర్ నర్సింగ్ రావు, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

❖ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

దశ, రాజన్న సిరిసిల్ల: ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగాఎస్పీమాట్లాడుతూదేశంలో18సంవత్సరాలు నిండినప్రతిఒక్కరూఓటర్లుగానమోదుచేసుకోవాలని,ప్రతిఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ

గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐలు, పోలీస్ కార్యాలయ అడ్మిన్‌స్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందా?

❖ గుండ గాని రాములు గౌడ్

దశ, తుంగతుర్తి: రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందా? అని అనిపిస్తుందని అనిపిస్తుందని బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు గుండ గాని రాములు గౌడ్ ఆరోపిస్తున్నారు. శనివారం విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతి దోపిడిని ప్రశ్నించిన టిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి వెబ్ సిరీస్ లాగా విచారణ జరుగుతుంది ఈ ప్రభుత్వం అని అన్నారు.6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిమరల్చడానికి కాంగ్రెస్ప్రభుత్వం మా నాయకులపై తప్పుడు కేసులు పెడుతుంది. మూసీ నది సుందరీకరణ పేరుతో 1 లక్ష 50 వేల కోట్ల దోపిడీని అడ్డుకున్నాడు కేటీఆర్. తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం లగచర్ల గిరిజన రైతుల భూములు బలవంతంగా లాక్కోవడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తే ఆ బాధితులకు అండగా ఉన్నాడు కేటీఆర్ .హిల్ట్ పాలసీ పేరుతో 5 లక్షల కోట్ల దోపిడీని అడ్డుకున్నాడు కేటీఆర్.హెచ్ సి యు భూములపై 10 వేల కోట్ల దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడితే అడ్డుకున్నది కేటీఆర్ .పేరుకే 7 వ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అన్నారు కానీ అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ పోలీసులు తుపాకులు పట్టుకుని కర్రలు పట్టుకుని యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు.

టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కరపత్రాలను ఆవిష్కరణ

❖ ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

❖ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ .పాండు

దశ, సంగారెడ్డి: సంగారెడ్డి గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ ఆర్.పాండు అన్నారు . శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు . ఈ నెల 30 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudycercle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా , మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15 , ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు., ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి. వెంకటేశ్వర్లు.జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి. అఖిలేష్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

దశ, ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం సామాజిక శాస్త్రాల విభాగము ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు అనేది దేశ అభివృద్ధికి, పురోగతికి, నవభారత నిర్మాణానికి పునాది వంటిదని అన్నారు. అందుకే ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఓటు నమోదు చేయించుకుని ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి, పౌరుడు, కులము, మతము, ప్రాంతము, వర్గము, డబ్బు ఏ ఇతర ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని సూచించారు. సదస్సు అనంతరం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి జి. రవి కుమార్, అధ్యాపకులు డాక్టర్ డివి రావు, డాక్టర్ డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ, డాక్టర్ నీలిమ, డాక్టర్ రాకేష్ భవాని, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ నరేందర్ రెడ్డి, డాక్టర్ నర్సింగ్ రావు, వంశీకృష్ణ, ప్రసాద్, హృదయ రాజు, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ మాధవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

దశ, నడిగూడెం : నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి విద్యార్థులే విద్యాశాఖ మంత్రిగా డి ఈ ఓ ఎంఈఓ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలో పాఠశాలలో పాఠ్యాంశాలు బోధించిన తీరు ఆకట్టుకుంది విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చదువుతోపాటు అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యమై భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్ సైదులు రాంబాబు లక్ష్మి రజియా నాగమణి భవాని శిరీష స్వప్న వీర కుమారి సాజిద విజయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ గుర్తింపుకు క్విజ్ పోటీలు

❖ సర్పంచ్ దున్నా శ్రీనివాస్

దశ , నడిగూడెం: విద్యార్థులలో ఉన్నసామర్థ్యాలనుగుర్తించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన,ఉపన్యాస పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఇష్టంతో చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపినాథ్, నిర్వాకులు బీరవల్లి తరుణ్ రెడ్డి,మండవ అనిల్, కొల్లిపాక ప్రేమ్ కుమార్,శ్రీరాముల నవీన్,శ్రీరాముల పవన్, చింతల నరేష్, గురుకుల,కస్తూరిబా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు. పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత నీటి సరఫరా చేసిన సర్పంచ్ బికోజి

దశ, తుంగతుర్తి: తుంగతుర్తి మండల పరిధిలోని బాపన్బాయి తండ గ్రామంలో నీటి సరఫరా లేకుండా చాలా ఇబ్బంది పడడంతో స్థానిక సర్పంచి బికోజి స్పందించి వెంటనే వాటర్ ఫిల్టర్ మోటార్ బాగు చేయించి తండా ప్రజలకు ఉచిత నీటి సరఫరా చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అర్ధరాత్రి లేపిన సేవకుని గా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉచిత నీటిని సర్పంచి చేసినందుకు సర్పంచ్ నీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ క్రాంతి కుమార్

దశ, తుంగతుర్తి: రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రజలకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని, ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడి దిక్కులేని వారవుతారని కావునా జాగ్రత్తలు తప్పక పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుధాకర్, వాహనదారులు, మహిళలు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్ అందుకున్న వాగ్దేవి

దశ, ఓయూ: యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి లీడర్ షిప్ ఎక్స్ లెన్స్ ఎంటర్ప్రెన్యూర్ విజన్ విభాగంలో వాగ్దేవి డొల్లు గౌరవ డాక్టరేట్ను అందుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన పలువురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డు జడ్జి డా. మధు సూధన్రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. దీపక్ ఫ్రాన్సిస్, యూనివర్సిటీ కరస్పాండెంట్ మేరీ తదితరులు వాగ్దేవికి డాక్టరేట్ను ప్రధానం చేశారు. కార్పొరేట్ నాయకత్వం, వ్యవస్థాపకత ఐటీ శిక్షణలో వాగ్దేవి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. డిజిటల్ వ్యూహం, ఎన్ఎల్పి ఆధారిత నాయకత్వ అభివృద్ధి, వ్యాపార స్కేలింగ్లో నిపుణులుగా నాయకత్వ నైపుణ్యం వ్యవస్థాపక దృష్టి, కోవిడ్ యుగ పరివర్తనలు, డిజిటల్ పరివర్తన వ్యాపార వృద్ధి ద్వారా సంస్థలకు మార్గనిర్దేశం చేయడం ద్వారా వాగ్దేవి గౌరవ డాక్టరేట్కు ఎంపికైనారు.

దళిత డాక్టర్ పై అగ్రకుల డాక్టర్ల వేధింపులు సహించం

దశ, సంగారెడ్డి సంగారెడ్డి పట్టణంలో నడుపుతున్న వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్నవైద్యులు అర్హతలు లేకున్నా సంబంధిత విభాగాలలో వైద్యం చేస్తున్నారనే ఆరోపణలపై డాక్టర్ ఆనంద్ (యూరాలజీ) తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా తన విధినిర్వహణలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ప్రజల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై చర్యలకు సిఫారసు చేసినందున కక్షతో డాక్టర్ ఆనంద్ గారిపై సన్ రైస్ ఆసుపత్రి డైరెక్టర్ పి స్వామి గౌడ్, వెల్నెస్ ఆసుపత్రి డైరెక్టర్ లాలాగౌడ్ మరియు పద్మావతి ఆసుపత్రి వైద్యుడు ఉమామహేశ్వర్లు కుట్రలు పన్నుతూ నేరుగా మరియు ఇతరుల పేర్లతో డాక్టర్ ఆనంద్ పై నిరాధార ఆరోపణలు చేస్తూ, వివిధ పిటిషన్లు వేసి కోర్టు ల చుట్టూ తిప్పుతూ, పోలీస్ లతో బెదిరింపులు చేయిస్తూ ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని దళిత ఉద్యోగ ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక మరియు జేఏసీ బృందం తో కలిసి సంగారెడ్డి డిఎం&హెచ్ఓ కార్యాలయంలో ఎఓ ను కలిసి తెలంగాణ వైస్ చైర్మన్ పోలీస్ రాంచందర్ పిర్యాదు చేశారు. ఇదంతా డాక్టర్ ఆనంద్ గారు కేవలం దళితుడైనందున ఆపై యూరాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం, జిల్లా నుండి అరుదైన రీతిలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికవ్వడం ప్రజల పక్షపాతిగా ప్రజలకు సరైన వైద్యం అందాలనే తపన ఉన్న వైద్యుడు అయినందున మాత్రమే ఆయనపై కుట్రలు పన్నుతూ వీరంతా కలిసి తనను ఒక్కడినే చేసి వేధిస్తున్నారు.

పైగా సన్రైజ్, వెల్నెస్, మరియు పద్మావతి ఆసుపత్రుల డైరెక్టర్లు అర్హత లేకున్నా వారి ఆస్పత్రులలో చికిత్స చేస్తున్నారు. ఆసుపత్రులు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు, అవసరం లేకున్నా ఆరోగ్యశ్రీ పథకాన్ని వాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కావున తక్షణమే పై మూడు ఆసుపత్రుల యజమానులపై ఆసుపత్రి నిర్మాణం పై ఆరోగ్యశ్రీ పథకం దుర్వినియోగంపై విచారణ చేపట్టి ఆయా ఆసుపత్రులను సీజ్ చేయగలరని డిమాండ్ చేస్తున్నాము. అలాగే డాక్టర్ స్వామి గౌడ్, లాలాగౌడ్ , మరియు ఉమామహేశ్వర లపై అలాగే ఆరోగ్య శ్రీ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న డాక్టర్ వికాస్ (Ortho) పై విచారణ చేపట్టి వీరి వైద్య చికిత్స లైసెన్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ విచారణ చర్యలు నిరాకరించిన యెడల ఉద్యోగ సంఘాలు దళిత బహుజన ప్రజా సంఘాలను జాగృతం చేసి సంగారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. మెమొరాండం ఇచ్చిన వారిలో దళిత ఉద్యోగ ప్రజా పరిరక్షణ వేదిక జేఏసీ నాయకులు సంగమేశ్వర్, లీగల్ సలహాదారులు బీబీపేట రాజు, జేఏసీ సంఘం సభ్యులు నర్సింలు, రాజు, ఎమ్మార్పీఎస్ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

దశ యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాత గుట్ట దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వాన మహోత్సవం-2026 కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కు అందజేశారు. ఈ మేరకు శనివారం ఆలయ పండితులు, వేద పండితులు బీర్ల అయిలయ్య కలిశారు. ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేసి, ప్రజాసేవలో, రాజకీయ జీవితంలో ఇంకా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భగవంతుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవమని, ఈ పర్వదినాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.

ప్రాథమిక విద్య బలోపేతంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల పాత్ర కీలకం

❖ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్

దశ, సూర్యాపేట ప్రతినిధి : జిల్లాలో ప్రాథమిక విద్య బలోపేతానికి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల కృషి కీలకమైందని జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేలా హెచ్ఎంలతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆయనకు జ్ఞాపికను అందజేసి సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్, గౌరవ అధ్యక్షులు తొగరు రామయ్య, జిల్లా నాయకులు మర్రు శ్రీనివాస రావు, వీరారెడ్డి, నాగేశ్వర్ రావు, రామయ్య, అంజయ్య, నవీన్ రెడ్డి, మురళికృష్ణ, రాంమూర్తి, వెంకన్న నాయక్, శ్రీనివాస్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

అందోల్జోగిపేట మున్సిపల్ ఎలక్షన్ బిఆరెస్ పార్టీ ఇంచార్జిగా నరహరి రెడ్డి

దశ, అందోల్: అందోల్జోగిపేట మున్సిపల్ ఎలక్షన్ బిఆరెస్ పార్టీ ఇంచార్జిగా నరహరి రెడ్డి. తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ఇన్చార్జిలను బీఆర్ఎస్ పార్టీ నియమించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అందోల్జోగిపేట మున్సిపల్ కి ఇంచార్జ్ గా మాజీ లైబ్రరీ చైర్మన్ నరహరి రెడ్డిని నియమించడం జరిగింది.

చెరువు కట్టల పునరుద్ధరణ పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

❖ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

❖ అందోల్ నియోజకవర్గం లోని రేగోడ్,అల్లాదుర్గ్,టేక్మాల్ చెరువులకు మహర్దశ

దశ, అందోల్: తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అందోల్ నియోజక వర్గంలోని అల్లాదుర్గ్, రెగోడ్, టేక్మాల్ (మెదక్ జిల్లా) మండలాలలో ఉన్న చెరువులు, కుంట కట్టల మరమ్మత్తులు, పీడర్ కెనాల్ పునరుద్ధరణ పనులు, పంట కాల్వల నిర్మాణం, పునరుద్ధరణ పనుల పై ఇరిగేషన్ అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో అల్లాదుర్గ్ మండలం లో ఉన్న 132 , టెక్మాల్ మండలం లోని 135 , రేగోడ్ మండలం లోని 91 చెరువులు, కుంటలు, పీడర్ కేనాల్ లు , పంట కాల్వల మరమ్మత్తుల కోసం బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను అదేశించారు.

అల్లాదుర్గ్ మండలం లోని చెరువుల, కుంటల క్రింద 5778 ఎకరాలలో సాగు అవుతున్న అయాకట్, టెక్మాల్ మండలంలోని 5802 ఎకరాలలో సాగు అవుతున్న అయాకట్, రేగోడ్ మండలం లోని 4011 ఎకరాలలో సాగు అవుతున్న ఆయాకట్ లకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించటం తో పాటు అదనపు ఆయకట్టు ను పెంచటానికి చెరువుల మరమ్మత్తు పనులు ఈ సీజన్ లో పూర్తి చేసేలా అవసరమైన కార్యాచరణ ను రూపోందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇరిగేషన్ శాఖాధికారులను అదేశించారు. టేక్మాల్ మండలం లోని చిన్నచెరువు, పెద్ద చెరువు, అల్లాదుర్గ్ లోని పటేల్ చెరువు, అల్లాదుర్గ్ చెరువు, బోల్కం చెరువు , గడ్డి పెద్దాపూర్ చెరువు, అప్పాజి పల్లి గిద్దమ్మ చెరువు, రామ్ పూర్ చెరువు, ముప్పారం చెరువు, నల్లకుంట చెరువుల కట్టల మరమ్మత్తుల తోపాటు ఫీడర్ కెనాల్ , పంట కాల్వల నిర్మాణం, పునరుద్ధరణ పనులపై మంత్రి చర్చించారు. అలాగే, రేగోడ్ మండలం లోని రేగోడ్ పెద్ద చెరువు , గజ్వాడ , కామోల్లి, కోత్వాల్ పల్లి పెద్ద చెరువుల చెర్వు కట్టల మరమ్మత్తు, ఫీడర్ కెనాల్ ,పంట కాల్వల పనుల పునరుద్ధరణ పనులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇరిగేషన్ శాఖ అధికారులు అంచనాల ప్రతిపాదనలను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఇరిగేషన్ శాఖాధికారులను అదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ రవీంద్ర కిషన్, డిప్యూటి ఈ ఈ సుబ్బలక్ష్మీ, ఎ ఈ లు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చిన మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు

దశ, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుకుంటున్న నీటి సమస్య తీర్చడానికి మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు ముందు వచ్చారు అక్కడి వార్డు ప్రజలు నీటి సమస్య ఎదుర్కుంటున్నాము అని అడగగానే శనివారం నాడు తన స్వంత డబ్బులతో వార్డు పరిధిలో రెండు బోర్లు వేయించాడు రెండు బోర్లలో మంచిగా నీళ్లు పడడంతో అప్పటికప్పుడు మోటార్లు బిగించి నీటి సమస్యకు పరిష్కారము చూపించారు దీంతో గల్లి వాసుల ఆనందం వ్యక్తం చేశారు గోపాల్ రావు చేస్తున్న ఇలాంటి సేవ కార్యక్రమాలకు ముగ్గులు అయినా గల్లి వాసులు ఎల్లపుడు మీ వెన్నంటే ఉంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు మాట్లాడుతూ కాలనీ వాసుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను మీకు ఏ సమస్య వచ్చినా నాకు ఒక్క ఫోన్ చేస్తే చాలు మీ కోసం అందుబాటులో ఉంటాను అని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు వెంట సీనియర్ బీజేపీ నాయకులు అంబిలిగే రవిశంకర్,ఎర్రగోల్ల ఆంజనేయులు నాగులపల్లి ముద్దుకృష్ణ, చాపల రవి,కొరివి మహేష్,మరియు కాలనీ యువకులు ఉన్నారు.

బాధితుల వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

❖ రోడ్డు ప్రమాద ఘటనపై వేగంగా స్పందించిన చివ్వేంల పోలీస్

దశ, సూర్యాపేట ప్రతినిధి : బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడి నుండే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు చివ్వేంల పోలీసులు అందించారు. శనివారం చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి వల్లభాపురం గ్రామ శివారులో ఆటో రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న చివ్వేంల పోలీసులు సంఘటనా పై వేగంగా ఘటన స్థలానికి చేరుకొని బాధితులను అంబులెన్స్ ఎక్కించి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించి అక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించామని చివ్వేంల ఎస్సై మహేష్ తెలిపారు. ఫిర్యాది గుంజి త్రివేణి ఆటోలో గాయపడిన వారు తుర్కా బాబు, తుర్కా మరియమ్మ, గుంజ సుగుణమ్మ,గుంజ విజయ్, తుర్క వీరబాబు లకు గాయాలు కాగా విజయ్ కు సీరియస్ గా ఉండటంతో హైదరాబాద్ కు మెరుగైన చికిత్స కొరకు పంపించారు.

మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్ ను పరామర్శించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ

దశ, అందోల్: అందోల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్ ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు . ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి కోలుకుంటున్న 4వ వార్డు మాజీ కౌన్సిలర్ హరికృష్ణ ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 14వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కర్స్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ దేశాలన్నింటి కన్న అత్యుత్తమ రాజ్యాంగ కలిగి దేశం అని ఎన్ని కులాలు మతాలు బిన్న సంస్కృతులు కలిగిన ఉన్న మనమంతా ఒక్కటే అని పేర్కొన్నారు. ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు ఇచ్చిందని అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు,హిందీ,ఇంగ్లీష్భాషల్లోరాజ్యాంగం ఔన్నత్యాన్ని చాటి చెప్పే ప్రసంగాలు దేశభక్తిగీతాలు అలరించాయి.